# ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., No.H.948

**ప్రధాన కార్యాలయము: మ్యూజియం రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ-2.**

**ఫోన్స్: 0866-2433379, 2436365**

## మహాజన సభ మీటింగు అజెండా అంశములపై వివరణ

**(సభ్యుల సమాచారము కొరకు)**

ది. 24-03-2024 ఆదివారం ఉదయం గం. 10-30 ని.లకు రైల్వే ఫంక్షన్ హాల్, గోపాలరెడ్డి రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడలో జరుగు మహాజనసభ సమావేశము నందు చర్చనీయాంశములపై వివరణ:

1) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట

**వివరణ:** గత మహాజనసభ సమావేశము అనంతరము ది. 01-06-2023 నుండి 15-02-2024 వరకు పాలకవర్గము వారు 1,475 మంది సభ్యులను చేర్చుకొని వారి నుండి రు.171.71 లక్షలు వాటా ధనముగా వసూలు చేసి యున్నారు. అదే కాలములో 751 మంది సభ్యులకు రు.99.83 లక్షల వాటా ధనము వాపసు చేసి యున్నారు.

బ్యాంకు నందు 01-06-2023 నాటికి నిల్వ యున్న వాటా ధనము రు.1606.61 లక్షలు కాగా, 15-02-2024 నాటికి సభ్యుల వాటా ధనము రు.1678.49 లక్షలుగా ఉన్నది. ది.01-06-2023 నుండి 15-02-2024 వరకు వాటా ధనము పెరుగుదల 4.47% గా నమోదైనది.

2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట

**వివరణ:** గత మహాజనసభ సమావేశము అనంతరము ది. 01-06-2023 నుండి 15-02-2024 వరకు పాలకవర్గము వారు 956 మంది సభ్యులకు రు. 9,250.04 లక్షలు తనఖా ఋణములు ఇచ్చి యున్నారు. మరియు 5,999 మందికి బంగారు ఆభరణముల తనఖాపై రు.9,660.28 లక్షల ఋణములు మంజూరు చేసి యున్నారు.

బ్యాంకు నందు 01-06-2023 నాటికి నిల్వ యున్న ఋణములు రు.42,788.82 లక్షలు కాగా, 15-02-2024 నాటికి నిల్వ ఋణములు రు.46,711.07 లక్షలుగా ఉన్నవి. అనగా, ది. 01-06-2023 నుండి 15-02-2024 మధ్య కాలములో రు.3,922.25 లక్షలు హెచ్చుగా మంజూరు చేయడమైనది. పెరుగుదల 9.17% గా నమోదైనది.

3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.

**వివరణ:** ది.27-02-2024 నాటికి సభ్యుల వద్ద నిల్వ ఉన్న ఋణములు రు. 46,885.73 లక్షలుగా ఉన్నది. అందులో రు.1,361.85 లక్షలు వాయిదా మీరి ఉన్నవి. వాయిదా మీరిన అప్పులు నిల్వ యున్న అప్పులలో 2.9% గా ఉన్నది. ఋణాల వసూళ్లు సంతృప్తికరంగా ఉన్నది.

ది.27-02-2024 నాటికి స్థూల నిరర్థక ఆస్తుల శాతము 11.66 గా ఉన్నది. ది.31-03-2024 నాటికి నిరర్థక ఆస్తుల శాతము కనిష్ఠ స్థాయికి తగ్గించుటకు సిబ్బంది కృషి చేయుచున్నారు.

4) 2024–25 ఆర్థిక సం.నకు బ్యాంకు Concurrent Audit, System Audit చేయుటకు ఆడిటర్లను నియమించుట మరియు వారికి ఫీజులను నిర్ణయించుట.

**వివరణ:** పాలకవర్గము వారు 2024–25 ఆర్థిక సంవత్సరమునకు కాంకరెంట్ ఆడిటర్లుగా M/s. సూర్యనారాయణ మూర్తి & కో., చార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ వారిని రు.8,25,000/– ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. కాంకరెంట్ ఆడిటర్ల నియామకము రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశిక సూచనలను అనుసరించి అవసరమైనందున వారి నియామకమును ఆమోదించవలసి యున్నది.

పాలకవర్గము వారు 2024–25 ఆర్థిక సంవత్సరమునకు ఇన్ఫర్మేషన్ సిస్టం ఆడిటర్లుగా M/s. గంగాధర్ & అసోసియేట్స్, చార్టర్డ్ అకౌంటెంట్, విజయవాడ వారిని రు. 3,25,000/– ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. ఇన్ఫర్మేషన్ సిస్టం ఆడిటర్ల నియామకము రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశిక సూచనలను అనుసరించి అవసరమైనందున మరియు బ్యాంకు యొక్క కార్యకలాపములు పూర్తిగా కంప్యూటీకరణ అయినందున ఇన్ఫర్మేషన్ సిస్టం ఆడిటర్ల నియామకము ఆమోదించవలసి యున్నది.

5) పాలవర్గము వారిచే బ్యాంక్ బ్రాంచిలకు భవనములు నిర్మించుటకు గాను నూజివీడు మరియు హనుమాన్ జంక్షన్ స్థలముల కొనుగోలును రాటిఫై చేయుట గురించి

**వివరణ:** పాలకవర్గము వారు నూజివీడు బ్రాంచి కొరకు భవనము నిర్మించుటకు గాను స్థలము కొనుగోలు చేయుటకు "నిర్మాణ కమిటీ" వారి సిఫార్సు మేరకు ది. 15–06–2023న తీర్మానము నెం.9 నందు నూజివీడులో 200.29 చ.గ.లు రు. 1,34,20,632/–లకు కొనుగోలు చేయుటకు తీర్మానించి సదరు ఆస్తిని బ్యాంకు పేర రిజిస్ట్రేషన్ చేయించి యున్నారు.

పాలకవర్గము వారు హనుమాన్ జంక్షన్ బ్రాంచి కొరకు భవనము నిర్మించుటకు గాను స్థలము కొనుగోలు చేయుటకు "నిర్మాణ కమిటీ" వారి సిఫార్సు మేరకు ది. 15–09–2023న తీర్మానము నెం.10 నందు హనుమాన్ జంక్షన్ లో 415.55 చ.గ.లు రు. 1,89,20,000/– లకు కొనుగోలు చేయుటకు తీర్మానించి సదరు ఆస్తిని బ్యాంకు పేర రిజిస్ట్రేషన్ చేయించి యున్నారు.

పై రెండు ఆస్తుల కొనుగోళ్లను రాటిపై చేయుట కొరకు పాలకవర్గము వారు మహాజన సభ ఆమోదము కొరకు సిఫార్సు చేసియున్నారు.

**M.B. పద్మిని,**
**సి.ఇ.ఓ. (ఇన్ చార్జి).**

**సభ్యుల సమాచారము కొరకు బ్యాంకు వెబ్ సైట్ నందు ఉంచడమైనది**
**నకలు: బ్యాంకు హెడ్ ఆఫీస్ మరియు బ్రాంచిల నోటీసు బోర్డుల యందు ఉంచడమైనది**